PRGI Reg No -"APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 77, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 07 - మే - 2026 , వెల రూ.5/-

## పశ్చిమాసియాలో డ్రోన్ల దాడి.. ముగ్గురు భారతీయులకు గాయాలు



- యూఏఈలోని పుజైరా చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో ముగ్గురు భారతీయ పౌరులు గాయపడటంపై భారత కేంద్ర విదేశాంగ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

యూఏఈలోని పుజైరా చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో మిగతా 2లో

## చైనా బాణాసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం: 21 మంది మృతి



- బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటు చేసుకొని 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.

బాణసంచా ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం చోటు చేసుకొని 21 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ సంఘటన చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లో ఉన్న బాణసంచా మిగతా 2లో

## దురుసుగా ప్రవర్తిస్తే మళ్లీ దాడులు చేస్తాం



- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- కొత్త ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నాం
- ఇది అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని అనుకోవడం లేదు

వాషింగ్టన్: పశ్చిమాసియాలో తాత్కాలికంగా నిలిచిపోయిన యుద్ధాన్ని పూర్తిగా ముగించేందుకు ఇరాన్ నుంచి వచ్చిన తాజా ప్రతిపాదనను సమీక్షిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## బెంగాల్ ప్రజల తీర్పుపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు



- మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందడంతో విజయవాడలో ఆ పార్టీ నేతలు విజయోత్సవర్యాలీ నిర్వహించారు.
- బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో భవానీపురంలోని సుజనా చౌదరి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు.
- ప్రజలు బీజేపీపై ఉన్న నమ్మకంతో మూడు రాష్ట్రాల్లో పట్టం కట్టారని అన్నారు.

మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందడంతో విజయవాడలో ఆ పార్టీ నేతలు విజయోత్సవర్యాలీ నిర్వహించారు. బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో భవానీపురంలోని సుజనా చౌదరి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. మిగతా 2లో

### విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..
# చిరకాల స్వప్నం నెరవేరింది

**ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది: సీఎం చంద్రబాబు**
**విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల**
**ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..**
**ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి**

- 2026 జూన్ 1 నుంచి అధికారికంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం
- వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం
- ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని ఆదేశం
- అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టీకరణ
- విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.
- ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు.
- మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది.
- ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.




విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మిగతా 2లో

## 'కట్టుకథలతో నాపై అట్రాసిటీ కేసు పెట్టారు'



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని.. హైకోర్టు ఆదేశాలతో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ వచ్చానని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు.
- అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేశారని మండిపడ్డారు.
- రాష్ట్రంలో హత్యలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని.. 70కి పైగా జర్నలిస్ట్‌లపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని.. హైకోర్టు ఆదేశాలతో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ వచ్చానని మిగతా 2లో

## అమరావతిలో 'ఇంద్రభవనం' - చంద్రబాబు భారీ అవినీతి


**అంతులేని దోపిడీ జరుగుతోంది: మేరుగు నాగార్జున**

- అమరావతిలో చంద్రబాబు 'ఇంద్రభవనం'
- గజం రూ.7,500కే కొని, రూ.50 కోట్లు అని ప్రజలను మోసం చేస్తున్న వైనం
- చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- రాజధానిలో పేదలకు ఇళ్లిస్తే డెమొగ్రాఫిక్ ఇంబేలన్సా?



ల్యాండ్ పూలింగ్‌లో అవినీతి జరిగిందని మాజీ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. అమరావతిలో పేదలు ఉండకూడదని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. రాజధానిలో మిగతా 2లో

## అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి



యూఏఈపై దాడులను సహించం..
ప్రధాని మోదీతీవ్ర ఆగ్రహం!
ఇకపై బెంగాల్ భయపడాల్సిన అవసరం లేదు

మధ్యప్రాచ్యంలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఇప్పుడు పొరుగు దేశాలకు పాకుతున్నాయి. తాజాగా యూఏఈలోని కీలకమైన ఫుజైరా పెట్రోలియం ఇండస్ట్రీస్ జోన్‌పై మిగతా 2లో

## హెల్మెట్ ధరిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం

**హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు కవచం**

- బైక్ ర్యాలీలో పాల్గొన్న హోం మంత్రి వంగలపూడి అనిత
- రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.
- రోడ్డు ప్రమాదాలపై ముందు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.



రోడ్డు ప్రమాదాలతో చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. రోడ్డు ప్రమాదాలపై ముందు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలాగా అవగాహన మిగతా 2లో

## పాలన నచ్చితే ప్రజలే గెలిపిస్తారు!



- విజయ్‌ను మనసారా అభినందిస్తున్నా : పవన్‌కల్యాణ్
- పాలన నచ్చితే ప్రజలు మళ్లీ గెలిపిస్తారని, లేకుంటే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనేందుకు తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు.
- నాలుగు రాష్ట్రాలు, ఒక యూటీ ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

### విద్యలో బాలికల ప్రతిభ
# రాష్ట్ర అభివృద్ధికి కీలకం

**ఏపీ పాలిసెట్ ఫలితాలు విడుదల**
**రికార్డు స్థాయిలో విద్యార్థుల హాజరు..**
**91.37శాతం ఉత్తీర్ణత..**

- ముందంజలో బాలికలు..
- ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి.
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను ప్రకటించారు.
- ఈసారి పరీక్షల్లో రికార్డు స్థాయిలో విద్యార్థులు పాల్గొనగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 91.37 శాతంగా నమోదైంది.
- పరీక్ష రాసిన వారిలో 1,48,950 మంది విద్యార్థులు అర్హత సాధించడం విశేషం.
- ఈ ఫలితాలు రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.
- ఈసారి మొత్తం 91.37శాతం ఉత్తీర్ణతగా నమోదైంది. గత సంవత్సరాలతో పోలిస్తే ఇది మంచి ఫలితంగా అధికారులు భావిస్తున్నారు.
- గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా ఈసారి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.



అల్లూరి సీతారామ రాజు జిల్లా -- 99.11శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానం, పోలవరం జిల్లా 95.46శాతం ఉత్తీర్ణత, పార్వతీపురం మన్యం జిల్లా 93.45శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు మంగళవారం విడుదల య్యాయి. ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను ప్రకటించారు. ఈసారి పరీక్షల్లో రికార్డు స్థాయిలో విద్యార్థులు పాల్గొనగా, మిగతా 2లో

## ప్లేస్ మీరు చెప్పినా ... నన్ను చెప్పమన్నా.. కూటమి అభివృద్ధిపై చర్చకు రెడీ



- మీటరు రోడ్డు కూడా వేయలేని అసమర్థులు
- వైసీపీ నేతలపై మంత్రి సవిత విసుర్లు
- ఉన్న పరిశ్రమలనే రాష్ట్రం నుంచి తరిమేశారు...
- రోడ్డేసిన తరవాతే బూచేపల్లికి వచ్చా...
- పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం

'రహదారులు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాం... రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు.. బూచేపల్లికి రోడ్డు వేసిన తరవాతే వస్తానని చెప్పాను...ఈరోజు చేసి చూపించాను... మిగతా 2లో

## అమెరికాలో ఆవుల హర్షవర్ధన్ రెడ్డి కుటుంబం తో ఆత్మీయంగా

మమేకమైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలి



రాయచోటి నేటి శుభోదయ దినపత్రిక మే,6: అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరంలో నివసిస్తున్న రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామ వాసి ఆవుల హర్షవర్ధన్ రెడ్డి నివాసాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు.. సతీసమేతంగా వెళ్లి హర్షవర్ధన్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను ఆయన తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడి స్వయంకృషితో,ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి హర్షవర్ధన్ రెడ్డి ఎదగడం గొప్ప విషయం అని,వారు సాధించిన విజయాలు అభినందనీయమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిరంతర కృషి, పట్టుదల, సేవాభావం కలిగిన హర్షవర్ధన్ రెడ్డి యువతకు ఆదర్శప్రాయ వ్యక్తి అని అన్నారు.

## ఏపీలో చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

- మరో 20 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రి గా కొనసాగాలని కోరుకుంటున్నా
- వంకరకుంటలో సాసవల చిన్నమ్మను దర్శించుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- సాసవల చిన్నమ్మ ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నా
- సాసవల చిన్నమ్మ ఆలయంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రత్యేక పూజలు



నల్లమాడ, నేటి శుభోదయ ::: ఏపీలో సుపరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా మరో 20 సంవత్సరాలు కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని వంకరకుంట గ్రామంలో ప్రసిద్ధి చెందిన సాసవల చిన్నమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వారికి సంప్రదాయ ఆలయ మర్యాదలతో అపూర్వ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రజల శ్రేయస్సు కోసం సాసవల చిన్నమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టీడీపీ నాయకులు మండల టీడీపీ కన్వీనర్ మైలే శంకర్,జయంత్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డిపల్లి నాయుడు ,చాంద్ బాషా,అరవింద్ ,శ్రీరాములు, రమనరెడ్డి నారాయణస్వామి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మారువేణి లక్షుమమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన

రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి నేటి శుభోదయ దినపత్రిక మే,6: గాలివీడు టౌన్లో టీడీపి నాయకులు రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ మారువేణి ఆనంద్ తల్లి మారువేణి లక్షుమమ్మ మృతి చెందిన విషయం తెలిసి,రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 51 మంది వైద్యులకు ఉద్వాసన



అమరావతి, మే 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వ వైద్యుల అనధికార సెలవులపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. 51 మంది బోధనాసుపత్రుల వైద్యులకు ఉద్వాసన పలికింది.వీరిలో 8 మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. త్వరలో మరో ముగ్గురు ప్రొఫెసర్ల పైనా చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. మరో 33 మంది వైద్యులకు ఛార్జి మెమోలు జారీ చేసినట్లు చెప్పారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించి లేదని హెచ్చరించారు.

## ఆంజనేయుని అనుగ్రహం గుడివాడ ప్రజలందరిపై ఉండాలి

-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము-శ్రీ వీరాంజనేయ స్వామి హనుమజ్జయంతి ఉత్సవ ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే.



గుడివాడ, మే 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయం) గుడివాడ ప్రజలందరిపై శ్రీ వీరాంజనేయ స్వామి వారి అనుగ్రహం కరుణాకటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. స్వామి వారి ఆశీస్సులతో ఈ ఏడాది హనుమజ్జయంతి వేడుకలు శోభాయామానంగా జరగాలన్నారు.గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న 272వ వార్షిక హనుమజ్జయంతి మహోత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఆవిష్కరించారు. ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి ఉత్సవాల పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు వి ఉత్సవాల నిర్వహణ, విశేష పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణం, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "శ్రీ వీరాంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులతో 272వ వార్షిక హనుమజ్జయంతి ఉత్సవాలు గుడివాడలో అత్యంత వైభవంగా జరగాలన్నారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు గుడివాడ ప్రజలందరిపై ప్రసరించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాననీ అన్నారు. భక్తులందరూ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి" అని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజులపాటు దేవస్థానంలో ఉత్సవాలు జరుగుతాయని ఈవో వాసు చెప్పారు.ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, పోలవరపు వెంకట్రావు, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు పొట్లూరు రవి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ సత్యనారాయణ, వేద పండితులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

# 1లక్షా 51వేల కోట్లతో పుట్టపర్తి నియోజకవర్గం లో భారీ పరిశ్రమలు ఏర్పాటు

- త్వరలో 40 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- ఈ రెండేళ్లలో నియోజకవర్గంలో రూ.85 కోట్లతో పలు అభివృద్ధి పనులు
- 5వేల మెగా వాట్ల సామర్థ్యంతో ఆమడ గూరు మండలంలో 33,వేల ఎకరాల్లో రిలయన్స్ సోలార్ విద్యుత్- ఓడి చెరువు,నల్ల మాడ మండలంలో 23 వేల ఎకరాల్లో సోలార్ భారీ ప్రాజెక్ట్
- వైసీపీ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో భూ సమస్యలు.- కుటుంబంలో చిచ్చు రేపేలా వైసిపి పాలనలో భూ సమస్యలతో ఆస్తి తగాదాలు
- భూ తగాదాలు ఉండకూడదు అనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వంలో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.- చంద్రబాబుది రైతు సంక్షేమ ప్రభుత్వం. - అమడ గూరు మండలంలో 526 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు



అమడగూరు, నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అమడగూరు మండలంలోనీ పూలకుంట్లపల్లి ,ఈడిగవారిపల్లి లో బుధవారం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 526 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.నియోజకవర్గంలో సుమారు రూ.1 లక్షా 51వేల కోట్ల పెట్టుబడులతో భారీ పరిశ్రమలను స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అందులో భాగంగా మే 15న పుట్టపర్తిలో రూ.1 లక్ష కోట్లతో ఏరోనాటికల్ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని తెలిపారు.అదేవిధంగా అమడగూరు మండలంలో సుమారు 33 వేల ఎకరాల్లో 5వేల మెగా వాట్ల సామర్థ్యం తో రూ.51 వేల కోట్లతో సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఓడి చెరువు, నల్లమాడ ప్రాంతాల్లో మరో 23 వేల ఎకరాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా దాదాపు 40 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన విధానాల వల్ల భూ సమస్యలు పెరిగాయని విమర్శించారు. రైతుల భూములపై హక్కులు తగ్గేలా చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు లేకుండా రైతులకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదలకు ఏ సమస్య వచ్చినా చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా అమలు అవుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 26 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు అదే విధంగా మరో 35 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 22 మాసాల్లోనే సుమారు 85 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టినట్లు తెలిపారు. ఆమడ గూరు మండలంలో జెకె పల్లి పంచాయతీలో కందుకూరుపల్లికి వెళ్లే రహదారుల నిర్మాణానికి 1కోటి 14 లక్షలు, పూలకుంట్లపల్లి పంచాయతీలో మద్దేమ్మగుడిపల్లి నుంచి దూదర గట్లపల్లికి రూ.36 లక్షలు, దిన్నేమీద కొత్తపల్లి కు రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. ఇంకా మూడేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు, 2 రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపుతామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అనంతరం పూలకుంటపల్లిలో 324 మంది రైతులకు ఈడిగవారిపల్లిలో 202 మంది రైతులకు రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప , టీడీపీ యువ నాయకులు శ్యాం బాబు, చినగానీపల్లి వెంకటరెడ్డి, గోవిందు, రాజారెడ్డి , ప్రభాకర్ రెడ్డి , కుమార్ రెడ్డి రఘువీరారెడ్డి, రమణారెడ్డి, హనుమంతు రెడ్డి, రామచంద్రారెడ్డి ,శాంతమ్మ , రామానాయక్ , మండల తహసిల్దార్ మారుతి ప్రకాష్ ఎంపీడీవో లోకనాథ్ రెడ్డి , రెవిన్యూ అధికారులు ఇతర శాఖ అధికారులు ,రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఖమ్మంలో అభివృద్ధి దూకుడు

-- మంత్రి తుమ్మల దిశానిర్దేశంతో ప్రగతి పథం 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంత్రివర్గ ఆమోదం
- డీఎఫ్టీతో ఇంటికే మినరల్ నీరు, దేశానికి ఆదర్శ ప్రాజెక్ట్ మూడున్నరేళ్లలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు - డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో విస్తృత పనులు పేదలకు గృహాలు, మౌలిక సదుపాయాల్లో పెరుగుదల - తుమ్మల దూరదృష్టి, పట్టుదలతో ఖమ్మం కొత్త దశలోకి - విలేకరుల సమావేశంలో మేయర్ పునకొల్లు నీరజ,15 డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుచూపు, కార్యదక్షతతో అభివృద్ధి దూసుకెళ్తోందని నగర మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడున్నర సంవత్సరాల్లో సుమారు రూ.100 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగర అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడమే విజయానికి కారణమని చెప్పారు. ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా పనులు అమలు చేస్తున్నారని వివరించారు. మౌలిక సదుపాయాల విస్తరణలో మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు. తుమ్మల పట్టుదల వల్లే ఈ మార్పు సాధ్యమైందని స్పష్టం చేశారు.

### టీటీడీ దేవాలయం ఖమ్మానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు

ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఈ ఆలయం నగరానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా ఇది అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఆలయ నిర్మాణంతో పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని వివరించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది దోహదపడనుందని అన్నారు. టీటీడీ ప్రమాణాలతో నిర్మాణం జరగనుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం మంత్రి తుమ్మల ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ముందుచూపు వల్లే ఖమ్మానికి ఈ గౌరవం దక్కిందని తెలిపారు. అదేవిధంగా టిటిడి బోర్డులో ఈరోజు ఆమోదం తెలిపినందుకుగాను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### డీఎఫ్టీ ప్రాజెక్ట్, ఇంటికే మినరల్ నీరు

దేశంలోనే తొలిసారిగా డీఎఫ్టీ (డ్రింక్ ఫ్రమ్ టాప్) ప్రాజెక్ట్ ఖమ్మంలో ప్రారంభం కానుందని మేయర్ రావూరి కరుణా సైదుబాబు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ట్యాప్ తిప్పగానే నేరుగా మినరల్ నీరు అందనుందని తెలిపారు. మొదటగా 15వ డివిజన్ పరిధిలో ఈ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు చెప్పారు. అమృత్ పథకం, మునిసిపల్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీరు అందనుందని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక అడుగని అన్నారు. ఆధునిక సాంకేతికతతో నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే ప్రాజెక్ట్‌గా ఇది మారనుందని చెప్పారు. ఈ ప్రణాళిక కూడా మంత్రి తుమ్మల దూరదృష్టి ఫలితమేనని స్పష్టం చేశారు.

### రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాల విస్తరణ

నగరంలో రూ.100 కోట్లకు పైగా నిధులతో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. కొత్తగూడెం స్కూల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.50 లక్షలతో డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. పశువుల ఆసుపత్రి నుంచి బస్తీ దవాఖానా వరకు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని వివరించారు. పలు ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. పీబీ నగర్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించారని తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఎన్ఎస్పీ కాల్వ వరకు సీసీ డ్రైన్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. నగర మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయని వివరించారు. ఈ పనులన్నీ మంత్రి తుమ్మల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

### పేదలకు గృహాలు, సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు

పేదల కోసం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి త్వరలో పంపిణీ చేయనున్నట్లు మేయర్ రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టినట్లు చెప్పారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వైకుంఠ ధామం వరకు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందన్నారు. స్కూల్ భవనాలు నిర్మాణంతో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పుట్టకోట ప్రాంతంలో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని




చెప్పారు. పుట్టకోట నుంచి అల్లిపురం వరకు బీటీ రోడ్లు నిర్మాణం కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి జరుగుతోందని వివరించారు. ఈ మార్పుకు మంత్రి తుమ్మల పట్టుదలే కారణమని తెలిపారు.

తుమ్మల ముందుచూపుతో ఖమ్మం కొత్త దశలోకి

ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషిస్తున్నారని రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించడం ఆయన ప్రత్యేకతగా తెలిపారు. ప్రతి పనిని సమయానికి పూర్తి చేయడంలో కార్యదక్షత చూపుతున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా ఆయన నిలిచారని వివరించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మాన్ని దేశానికి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. టీటీడీ దేవాలయం, డీఎఫ్టీ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. తుమ్మల నాయకత్వంలో ఖమ్మం కొత్త శకానికి నాంది పలుకుతోందని స్పష్టం చేశారు.

# ఖమ్మం అభివృద్ధిపై మేయర్ పునుకొల్లు నీరజ మార్క్

- ఐదేళ్లలో రూ 4000 కోట్ల నిధులతో సమాగాభివృద్ధికి ప్రత్యేక కృషి
- విలేకరుల సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రూ 4000 వేల కోట్ల రూపాయల నిధులతో సమాగాభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహార తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నగర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. గత ఐదేళ్లలో ఖమ్మం నగరం మున్సిపాలిటీ స్థాయి నుంచి ఆధునిక కార్పొరేషన్‌గా రూపుదిద్దుకుందని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ తమ పాలనలో కార్పొరేషన్ భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించామని చెప్పారు. లకారం ట్యాంక్‌బండ్ అభివృద్ధితో నగరానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) పనులు వందల కోట్ల వ్యయంతో చేపట్టి తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు.విద్య, వైద్య రంగాల్లో కూడా పురోగతి సాధించినట్లు తెలిపారు. స్వామి నారాయణ పాఠశాల, మెడికల్ కాలేజీ వంటి ప్రాజెక్టులు నగరానికి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.150 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణం కొనసాగు తుండగా, ప్రతి డివిజన్‌లో రూ.10--12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. విలీన గ్రామాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక అభివృద్ధిలో భాగంగా రఘునాథపాలెంలో ఇస్కాన్ ఆలయం, అల్లీపురంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. అలాగే లకారం ట్యాంక్‌బండ్ వద్ద శిల్పారామం, ఖమ్మం కోట వద్ద రోప్‌వే ప్రాజెక్టులను చేపట్టినట్లు వెల్లడించారు.నగరంలో పెట్ పార్క్ ఏర్పాటు చేయడం కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రీనరీ పెంపుపై దృష్టి సారించి నగరమంతా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచినట్లు తెలిపారు. పార్కుల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, ఆయన సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. నగరంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వేగంగా జరుగుతున్నాయని, ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేపడతామని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో దాదాపు రూ.4000 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, పార్టీలకు అతీతంగా కార్పొరేషన్ పాలకవర్గం ఏకగ్రీవంగా పనిచేసిందని మేయర్ తెలిపారు. పరిశుభ్రతలో ఖమ్మం ముందంజలో ఉందని, దీనికి శానిటేషన్ కార్మికుల కృషి ముఖ్య కారణమని వారిని అభినందించారు.ఖమ్మం నగరం తెలంగాణలో అభివృద్ధిలో ముందంజలో నిలుస్తోందని, హైదరాబాద్ తర్వాత కీలక స్థానంలో ఎదుగుతోందని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నరహరశెట్టి ప్రసాద్ కు ఉత్తమ హాస్య నటుడి అవార్డు



గుడివాడ, మే 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఈ నెల 4,5,6 తేదీలో గుంటూరు జిల్లా కొలకలూరులో జరిగిన కొలంకపురి రాష్ట్ర స్థాయి నాటక పరిషత్ పోటీలో గుడివాడ నటుడు నరహరిశెట్టి ప్రసాద్ ఉత్తమ హాస్య నటుడి అవార్డును అందుకున్నారు. మూడు రోజులపాటు జరిగిన ఈ నాటక పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి మొత్తం 14 నాటికలు రాగా, 'అనగనగా ఒక రాత్రి' నాటిక లో నటించిన ఉత్తమ ప్రతి నాయకుడి పాత్రకు లక్ష్మీ'స్ ఎన్టీఆర్ ఫేమ్ విజయకుమార్ కు, ఉత్తమ హాస్య నటుడిగా నరహరిశెట్టి ప్రసాద్ కు, ఉత్తమ మేకప్ లకు మూడు అవార్డులు వచ్చాయి.కొలంకపురి కళా పరిషత్ లో ఉత్తమ హాస్య నటుడు అవార్డు వచ్చిన సందర్భంగా గుడివాడ పట్టణంలోని పలువురు నాటకరంగ మిత్రులు నరహరి శెట్టి ప్రసాద్ ను ఎం వి జి ఆంజనేయులు , కళకారుల సంఘం గౌరవాధ్యక్షులు నెరుసు చింతయ్య , అధ్యక్షుడు కొడాలి రాజా, మట్టారాజా, సలాది మల్లిఖార్జునరావు, ఆర్వీయల్ నరసింహారావు, వంశీ, శీరం శ్రీనివాసరావు, కటికం వెంకటేశ్వరరావు, శొంఠి శ్రీనివాస్, నాగేశ్వరరావు, సీనియర్ నటీమణులు కోటేశ్వరి, విజయ తదితరులు అభినందించారు.

## అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో ఎఫ్. సి. ఐ. గోడౌన్ కి తప్పిన ప్రమాదం

### –ఆరుగంటలకు పైగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన సిబ్బంది



గుడివాడ, మే 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఎఫ్. సీ.ఐ లో ఉన్న సరుకులకు ఎటువంటి నష్టం జరగకుండా గుడివాడ అగ్నిమాపక సిబ్బంది ఆరు గంటల పాటు నిర్విరామంగా కృషిచేసి మంటలను నిలువరించారు. వివరాల్లోకి వెళితే మల్లయ్యపాలెం రైల్వే గేటు పక్కనే ఉన్న ఎఫ్. సీ.ఐ. కి ఆనుకుని ఉన్న పది ఎకరాల స్థలంలోని చెట్లు, ముళ్లకంపలు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో అగ్నికి ఆహుతి కాగా ఆప్రాంతమంతా మంటలు పెద్దఎత్తున ఎగిసి పడడంతో ఎఫ్. సి. ఐ. సిబ్బంది నాగబాబు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం అందించారు. హుటాహుటిన అగ్నిమాపక అధికారి తన సిబ్బందితో ఎస్. సి. ఐ. గోడౌన్ కు చేరుకొని పరిస్థితిని గమనించారు. ఒక ఫైర్ ఇంజన్ తో మంటలను అదుపుచేయడం కష్టమని, ఒక పక్కన ఎగిపడుతున్నమంటలు, ఆప్రాంతమంతా పొగతో నిండిపోవడంతో పామర్రు అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి మిస్ట్ వాహనాన్ని రప్పించారు. మొత్తం మూడు ఫైర్ ఇంజన్ లతో మంటలను అదుపుచేసేందుకు 15 మంది సిబ్బంది సుమారు ఆరు గంటలకు పైగా కృషి చేసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (బఫర్ స్టోరేజ్ కాంప్లెక్స్ ) సుమారు 15 మంది సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేసి, అగ్ని ప్రమాదాన్ని సమీపంలోని ఎఫ్‌సీఐ గోదాములో ఉన్న సుమారు రూ.240 కోట్ల విలువైన నిల్వలకు వ్యాపించకుండా అడ్డుకొని, రాత్రి 10 గంటల వరకు నిరంతరంగా శ్రమించి అగ్నిని పూర్తిగా నివారించగలిగారు.



## "సమస్యలతో సతమతమవుతున్న మీనవల్లూరు

### ఇంచార్జ్ కార్యదర్శి పాలనలో ఇబ్బందులు.కంపు కొడుతున్న కచ్చా డ్రైన్లులికార్యదర్శి కి గుర్తు వచ్చినప్పుడు మాత్రమే గ్రామంలోకి వచ్చేది పట్టించుకోని అధికారులు"



పెంటపాడు మే 6 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) పెంటపాడు మండలంలోని మీనవల్లూరు గ్రామం సమస్యలతో శతమాతమవుతుంది. గ్రామం కొంతకాలంగా ఇంచార్జ్ కార్యదర్శి పాలనలో ఉండటంతో ఈ గ్రామం పై దృష్టి సారించే వారే కరవయ్యారు. గ్రామంలో త్రాగునీరు భూగర్భ జలాల కావడంతో ఆ నీటిని క్లోరినేషన్ లేకుండా నేరుగా ప్రజలకు పంపిణీ చేయడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పారిశుధ్య పని వారు లేకపోవడంతో గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారం పెరిగి పోయింది. చెత్తాచెదారం ద్వారా దోమలు ఉధృతి పెరగడంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన ఎక్కడా ఏంటని ప్రశ్నలు తప్ప పరిష్కారం లేదు. గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారిందామని ఆలోచన వారిలో కొరవడింది. పారిశుధ్య పరిస్థితులను పాత్రికేయులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఈ వారంలో పారిశుధ్య కార్మికులను పెట్టి పరిస్థితులను చక్కదిద్దుతామని చెబుతున్నారు. ఆర్థిక సంఘ నిధులు పంచాయతీలకు మెండుగా వచ్చిన ఆ నిధులను వినియోగించి ప్రజా ఉపయోగకర పనులు చేయాలని ఆలోచన కార్యదర్శులు లేకపోవడం శోచనీయం.

## "బత్తాయి జ్యూస్ పంపిణీ జనసేన నాయకుడు వెంకట్రామయ్య"



తాడేపల్లిగూడెం మే 6 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)నిట్ క్యాంపస్ ప్రధానద్వారం ఎదురుగా స్థానిక ల్యాండ్ లార్డ్ పైబోయిన వెంకట్రామయ్య నిర్వహిస్తున్న చలివేంద్రంలో గురువారం బత్తాయి జ్యూస్ పంపిణీ !చేశారు.నిట్ వద్ద తాము గత 40 రోజుల నుంచి నిర్వహిస్తున్న చలివేంద్రంలో గురువారం ప్రత్యేకంగా బత్తాయిరసం ఇచ్చినట్లు పైబోయిన వెంకట్రామయ్య తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే దాహార్తులకు మండే ఎండలలో ఉపశమనం కలిగించడం కోసం ఈ ఏర్పాటు చేశామని, దాదాపు ఆరు వందలమంది ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పైబోయిన వెంకట్రామయ్య , పైబోయిన కిరణ్ కుమార్, పైబోయిన నిఖిలేశ్వర్ కృష్ణమూర్తి, చోడిశెట్టి ప్రసాద్ , సాయి , సునీల్, కర్రి సురేష్, పఠాన్ వల్లీ పాల్గొన్నారు.

## ఖరీఫ్ నాటికి సాగునీటి కాలువల పనులు పూర్తి చేయాలి

### -కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం, మే 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జిల్లాలో వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీటి, మురుగు కాలువల్లో తూడు, పిచ్చి మొక్కలు తొలగింపు, పూడికతీత, మరమ్మతు పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జలధార -- జల హారతి కార్యక్రమం పురోగతి, అలాగే సాగునీటి కాలువల పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార -- జల హారతి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో నీటి రీఛార్జ్ షాఫ్ట్‌లను ఏర్పాటు చేయాలని, భూగర్భ జలమట్టం తక్కువగా ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో గుర్తించి అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సాగునీటి కాలువల పనులకు సంబంధించి మాట్లాడుతూ, గుర్రపు డెక్క, తూడు, పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత, మరమ్మతు పనులను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పని రైతుల సమక్షంలోనే జరగాలని, పనులు పూర్తయ్యాక స్థానిక రైతుల నుంచి ధృవీకరణగా సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. తాను క్షేత్రస్థాయి పర్యటనలకు వచ్చినప్పుడు రైతులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడతానని, పనులు జరగలేదని రైతులు చెబితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఈ గుణకర్, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, కేసి డివిజన్ ఈఈ రవి కిరణ్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ 2026 కొత్త నియమావళి ప్రకారం నగరంలోని నాలుగు రంగుల చెత్తబుట్టలను ఏర్పాటు చేయండి: విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ 2026 కొత్త నియమావళి ప్రకారం నగరంలోని నాలుగు రంగుల చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్ వద్ద సమావేశపు గదిలో శాఖధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యర్థ పదార్థాల నిర్వహణ 2026 నియమావళి ప్రకారం, నగర పరిధిలో గల మూడు చెత్తబుట్టలను నాలుగు చెత్త బుట్టలుగా చేయాలని, ఎరుపు, పచ్చ, నీలంతో పాటు నలుపు రంగు గల చెత్తబుట్టను కూడా వాడాలని అధికారులను ఆదేశించారు. కూరగాయల వ్యర్థాలు, పళ్ళ వ్యర్థాలు లాంటి తడి చెత్త, పచ్చబుట్టలో,పేపర్ ముక్కలు, అట్టముక్కలు, ప్లాస్టిక్ బాటిల్ లాంటి పొడి చెత్త, నీలం బుట్టలో, డైపర్, సానిటరీ నాప్కిన్లు, వాడి పడేసిన కాటన్ బ్యాండేజ్ లాంటి చెత్త, ఎరుపులో వేయడమే కాకుండా పగిలిపోయిన బల్బులు, బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వ్యర్థాలు, పెయింట్ డబ్బాలు, నెయిల్ పాలిష్ లాంటివి, నలుపు రంగులో గల చెత్తబుట్టలో వేసేటట్టు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం దృశ్య అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సరఫరాలో, పార్కుల నిర్వహణ, సమ్మర్ క్యాంపు, మొక్కల సంరక్షణ వంటి విషయాల్లో ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్ చీఫ్ సిటీ ప్లానర్, కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం.విజయలక్ష్మి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నగరంలోని మురుగు నీరు పూర్తిస్థాయిలో శుద్ధి చేసేలా చర్యలు

### : విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- నగరంలోని మురుగు నీరు పూర్తిస్థాయిలో శుద్ధి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్ వద్ద గల సమావేశపు గదిలో యూనిడో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనిడో నిధులతో చేపట్టిన రామలింగేశ్వర నగర్ లో 20 యం ఎల్ డి సామర్థ్యం గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు సింగనగర్, జక్కంపూడి, రామలింగేశ్వర నగర్ లో గల గ్యాస్ జనరేషన్ ప్లాంట్ గురించి సమీక్షించారు. జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేసి, త్వరగా నగరంలోని మురుగు నీరు మొత్తం శుద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కూడా యునిడో వారి తరపునుండి మరిన్ని ఇటువంటి ప్రాజెక్టులు విజయవాడ నగర నగరపాలక సంస్థ సౌజన్యంతో చేసేటట్టు చర్యలు తీసుకోవాలని యూనిడో వారిని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, యూనిడో ప్రతినిధులు డాక్టర్ ఎంపీ సింగ్, దీపిక, ఎన్ యు గౌరవ వర్మ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి గోడపై జనాభా లెక్కల గుర్తులు, అంకెలు వేయుటకు సహకరించండి

### విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జనగణన కార్యక్రమం ఈ నెల 4 నుండి పూర్తి స్థాయిలో కొనసాగుతోందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జనాభా లెక్కల సేకరణను ప్రశ్నోత్తరాల రూపంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 51,055 మంది ప్రజల వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.జనగణన ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయుటకు ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడంతో పాటు, ఇంటి గోడపై జనాభా లెక్కల అధికారుల చిహ్నాలు, అంకెలు వేయుటకు అనుమతించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఇంటి గోడపై వేసే గుర్తులు మరియు అంకెల ద్వారా ఆ ఇంటిలో నివసిస్తున్న సభ్యులు జనాభా లెక్కల ప్రక్రియలో పాల్గొన్నట్లు గుర్తింపుగా నమోదు అవుతుందని తెలిపారు. ఈ గుర్తులు పూర్తిగా అధికారిక అవసరాల కోసమే వినియోగించబడతాయని, ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా సహకరించాలని కోరారు.

## హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

### : ఎంపీ కేశినేని చిన్ని




విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- విజయవాడ ఎంపీ కార్యాలయంలో ఎంపీ కేశినేని చిన్ని ని విశ్వహిందూ పరిషత్ సంబంధీయులు మర్యాద పూర్వకంగా కలిశారు విశ్వహిందూ పరిషత్తు యువ విభాగం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమజ్జయంతి శోభ యాత్ర బైక్ ర్యాలీ పోస్టర్ ను విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆవిష్కరించారుఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ హనుమజ్జయంతి సందర్భంగా విశ్వ హిందు పరిషత్ విజయవాడ మహా నగర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ జరగడం గొప్ప శుభ పరిణామం అని ఎంపీ తెలిపారు.ఈనెల 12 న విజయవాడ బి ఆర్ టి ఎస్ రోడ్డు నుండి ప్రారంభం కానున్న హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ బి ఆర్ టి ఎస్ రోడ్డు నుండి ప్రారంభం అయ్యి విజయవాడ ప్రధాన కూడలిలు నుండి వెళుతూ విజయవాడ వన్ టౌన్ లోని హనుమాన్ పీఠం వద్ద ముగుస్తున్నట్లు తెలియజేశారు ప్రతి ఒక్క హిందూ సోదరుడికి ఎంపీ చిన్ని హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు యావత్ హిందూ సోదరులంతా పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ బైక్ ర్యాలీలు ఒకేసారి జరగడం గొప్ప విషయం అని ఎంపీ చిన్ని అన్నారుఈ కార్యక్రమంలో విజయవాడ మహానగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ జిల్లా సేవా ప్రముఖ పి లక్ష్మీనారాయణ జిల్లా సహకార దర్శి కొంపల్లి శ్రీనివాస్ ప్రఖండ ప్రముఖ్ వీర్రాజు బజరంగ్ దళ్ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంతో ఆదాయం –రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

### -రూ.4 కోట్లతో పెనుకొండలో రెండు ఎకో పార్కుల నిర్మాణం
### -త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభం
### -భారీ ఎన్టీఆర్ విగ్రహం కూడా రిజర్వాయర్ లో ఏర్పాటు




పెనుకొండ, మే 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో పెనుకొండ ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించనున్నామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు కృషి చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గొల్లపల్లి రిజర్వాయర్ లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.450 కోట్లపై నిధులతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక పటంలో పెనుకొండను నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెనుకొండ పట్టణంలోని తిమ్మరుసు సమాధి వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.ముఖ్యంగా రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సైతం అమలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పెనుకొండ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా పలు ప్రాజెక్టులను చేపట్టామన్నారు. వీరన్నకొండపై రూ.450 కోట్లతో ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కొండ కింద 60 ఎకరాల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతారన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రవచనాలు, కృష్ణతత్వ బోధనలు చేస్తారని మంత్రి సవిత తెలిపారు. రూ.4 కోట్లతో 2 ఎకో పార్కుల ఏర్పాటునగర వన్ యోజన ప్రాయోజిత పథకం కింద పెనుకొండ పట్టణంలో రెండు ఎకో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. వీరన్న కొండపై రూ.2 కోట్లతో శ్రీకృష్ణదేవరాయ ఫోర్ట్ ఎకో పార్క్, పట్టణంలోని బెంగుళూరు–హైదరాబాద్ హై వే పక్కన మరో రూ.2 కోట్లతో పెనుకొండ ఎకో పార్క్ ను నిర్మిస్తున్నామన్నారు. ఈ ఎకో పార్క్ లో చిన్న పిల్లల ఆటస్థలం, పచ్చిక బయలుతో కూడిన ల్యాండ్ స్కిప్పింగ్, ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ ఫూల్, చిట్టడవిని తలపించేలా మియావాకి ప్లాంటేషన్, రెస్టారెంట్, ట్రెక్కింగ్ పాత్ నిర్మించనున్నట్లు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ ఎకో పార్క్ లో ఆట స్థలం, రెస్టారెంట్, సందర్శకులు బస చేసేలా కాటేజీలు, సన్ రైజ్, సన్ సెట్ వ్యూపాయింట్లు, కొండపైనున్న బైరావని కుంటకు రహదారి ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి సవిత తెలిపారు. త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభంపర్యాటక అభివృద్ధిలో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ లో త్వరలో బోటింగ్ ప్రారంభించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. రిజర్వాయర్ లో రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరందించిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. కుంభకర్ణ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నామని, ఇందుకు సంబంధించిన డీపీఆర్ లు సైతం రూపొందించి, ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు. రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించడం ద్వారా పట్టణానికి వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయం కూడా రానుందని, పలువురికి ఉపాధి సైతం లభించనుందని మంత్రి సవిత తెలిపారు. టోల్ గేట్ తో అసాంఘిక కార్యక్రమాలకు చెక్అంతకు ముందు తిమ్మరుసు సమాధి వద్ద టోల్ గేట్ ను మంత్ర సవిత ప్రారంభిస్తూ మాట్లాడారు. టోల్ గేట్ ను ఏర్పాటు చేయడం ద్వారా కొండపై అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసే అవకాశం కలుగుతుందన్నారు. కొండపై సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల కొండపైకి వెళ్లేవారికి భద్రతతో పాటు భరోసా కూడా లభిస్తుందన్నారు. అనంతరం ఆమె వీరన్నకొండ వద్ద మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం

**- విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్**
**- సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్**
**- కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు**
**- తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమ**
**- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 39 వేల మందికి ఉద్యోగాలు**
**- నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దాం**

అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు బుధవారం ఆమోదం తెలిపింది.


**- ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి**

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని, కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

**- వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఈలు కీలకం**

సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ లో రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

**- 17వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనల వివరాలు - ఇంధన రంగంరి**



లయన్స్ ఇండస్ట్రీస్ - శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులు, 20 వేల మందికి ఉద్యోగాలు.క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులు, 40 మందికి ఉద్యోగాలు3.క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు, 125 మందికి ఉద్యోగాలు.క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు 125 మందికి ఉద్యోగాలు.అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులు, 3375 మందికి ఉద్యోగాలు. యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులు, 5820 మందికి ఉద్యోగాలు. అమృత శ్రీ బయో సీఎన్జీ లిమిటెడ్ విజయనగరం రూ.89 కోట్ల పెట్టుబడులు, 402 మందికి ఉద్యోగాలు.బాలాజీ బయోఎనర్జీ ఆర్గానిక్స్, నెల్లూరు జిల్లా రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు.హెచ్ పీసీఎల్ రెన్యూబుల్ గ్రీన్ ఎనర్జీ, ఏలూరు జిల్లా రూ.100 కోట్ల పెట్టుబడులు, 150 మందికి ఉద్యోగాలు.ఎనర్జియా బయో ఫ్యూయల్స్ తిరుపతి జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు.విభా బయో ఫ్యూయల్స్ తూర్పుగోదావరి జిల్లా రూ.67 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు.ఐఓసీ జీపీఎస్ రెన్యువబుల్స్ ఎన్టీఆర్ జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.120 కోట్లు పెట్టుబడులు, 200 మందికి ఉద్యోగాలు,డెల్టా బయోగ్యాస్ పలనాడు జిల్లా రూ. 100 కోట్లు పెట్టుబడులు, 750 మందికి ఉద్యోగాలు.--- ఐటీరిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు.క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులు, 721 మందికి ఉద్యోగాలు.ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడి, 20 మందికి ఉద్యోగాలు.

**ఫుడ్ ప్రాసెసింగ్**

స్నేహా ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులు, 435 మందికి ఉద్యోగాలు.

**- పరిశ్రమలు**

గ్రిడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులు, 320 ఉద్యోగాలు.అపోలో టైర్స్ , తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు.ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులు, 172 మందికి ఉద్యోగాలు.రాయల్ ఎన్ ఫీల్డ్ , తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులు, 3 వేల మందికి ఉద్యోగాలు.చెట్టినాడ్ సిమెంట్స్ , పలనాడు జిల్లా, రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు.ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులు, 102 మందికి ఉద్యోగాలు.ఐటీసీ లిమిటెడ్, గుంటూరు జిల్లా రూ.51.65 కోట్ల పెట్టుబడులు, 50 మందికి ఉద్యోగాలు.హ్యాంగ్యో ఐస్ క్రీమ్స్ తిరుపతి జిల్లా రూ.74.49 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళకు అండగా ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- బి.ఆర్.టి.ఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 59వ డివిజన్ సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన శ్రీమతి ఎస్.కె నజీరున్ కు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కుట్టు మిషన్‌ను అందజేశారు.బుదవారం ఉదయం ఎమ్మెల్యే ను కలిసిన ఎస్.కె నజీరున్ గత కొన్ని నెలలుగా తమ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, జీవనోపాధి కోసం ఏదైనా ఉపాధి అవకాశాన్ని కల్పిస్తే ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బొండా ఉమా ఆమె పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆమెకు కుట్టు మిషన్ అందజేస్తే స్వయం ఉపాధి ద్వారా కుటుంబాన్ని పోషించుకోగలనని తెలుసుకున్నారు.దీనితో ఎమ్మెల్యే ౹-4 కార్యక్రమంలో భాగంగా, మార్గదర్శకంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ సొంత నిధులతో 12,000 విలువ చేసే కుట్టు మిషన్‌ను నజీరున్ కు అందజేశారు.ఈ సందర్భంగా నజీరున్ మాట్లాడుతూ తన సమస్యను తెలుసుకొని వెంటనే స్పందించి ఉపాధి కల్పించేలా సహాయం చేసిన ఎమ్మెల్యే బొండా ఉమాకు అలాగే బొండా సిద్దార్థ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కుట్టు మిషన్ తన కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛ సర్వేక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం

**: ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- సెంట్రల్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి బుదవారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంపై విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ దేశవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, మన వీధులు, కాలనీలు, డివిజన్లు, నియోజకవర్గం శుభ్రంగా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణం వల్ల ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ప్రభుత్వం తరపున తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధంగా ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటి వద్ద నుంచి చెత్తను సేకరిస్తున్నామని చెప్పారు. పరిశుభ్రత పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని.స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా "సిటిజన్ ఫీడ్‌బ్యాక్" సర్వే నిర్వహించబడుతోందని, ప్రభుత్వం తరపున వచ్చే ప్రతినిధులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సర్వేలో పాల్గొనే వారు అధికారికంగా ప్రభుత్వం పంపిన ప్రతినిధులేనని, ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా స్పందించాలని సూచించారు."స్వచ్ఛాంధ్ర -- స్వచ్ఛ భారత్" కార్యక్రమాలను విజయవంతం చేయడం ద్వారా మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవచ్చని, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సానుకూల ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.పరిశుభ్రమైన విజయవాడ, సెంట్రల్ నియోజకవర్గం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## హనుమాన్ జయంతికి ఎంపీ కేశినేని చిన్ని కి ఆహ్వానం అందజేత



విజయవాడ, మే 7 (నేటి శుభోదయ):- మాచవరంలోని శ్రీ దాసాంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 10వ తేదీ నుంచి 15 వరకు జరుగు పంచాహ్నిక మహోత్సవ శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలకు విజయవాడ ఎం.పి కార్యాలయంలో ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని)ని కలిసి ఆహ్వాన పత్రికను ఆలయ చైర్మన్ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్, ఆలయ కార్య నిర్వహణాధికారిని పి. లోకేశ్వరి, ఆలయ పాలక మండలి సభ్యులు బొమ్మదేవర రత్నకుమారి, లంబా దుర్గా, పరసా భాగ్యలక్ష్మి, ఆలయ సిబ్బంది నాయుడు. కలిసి అందజేసారు.

## - పశువుల గోడు అధికారులకు పట్టదా మర్తాడు గ్రామంలో నిరుపయోగంగా నీటి తొట్టెలు



అనంతపురం, నేటి శుభోదయ ::: గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మించిన పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. వేసవి వేడిలో పశువుల దాహార్తి తీర్చాల్సిన ఈ తొట్లు చెత్త కుప్పలతో నిండిపోయాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ దుస్థితి నెలకొందని, వెంటనే వీటిని ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.అయితే ఈ తొట్టెలలో ఎప్పటికప్పుడు నీటి ని నింపడం, మరమ్మతులు తదితరాల విషయాలను పర్యవేక్షించాలనే నిబంధన ఎందుకు మరిచిపోయారో అంటూ పాడి రైతులు, పశు పెంపకం దారులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మర్తాడు గ్రామంలో ఉన్న నీటి తొట్టెకీ మరమ్మత్తులు చేయించి, ఎండల కాలంలో మూగజీవాలు దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అనుమతులు లేకుండా రాత్రి సమయంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు

**-- 8 లారీలు స్వాధీనం - గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల తర్వాత చర్యలు...**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ సీతానగరం మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రాత్రి వేళల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరుగుతోందన్న ఫిర్యాదుల మేరకు సీతానగరం ఎస్సై బి వినయ్ ప్రతాప్ నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 8 ఇసుక లారీలను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కాటవరం, మునికూడలి, రఘుదేవపురం, సింగవరం, పక్కిలంక ప్రాంతాల్లో ఇసుక ర్యాంపుల నుంచి డంపింగ్ యార్డుకే కాకుండా అక్రమంగా ఇసుక తరలింపులు జరుగుతున్నాయని రైతులు, ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కొన్ని ర్యాంపులకు అనుమతులు ఉన్నప్పటికీ, సరైన బిల్లులు లేకుండా మరియు భద్రతా నిబంధనలు పాటించకుండా రవాణా జరుగుతోందని ఆరోపించారు.ఈ ఫిర్యాదుల నేపథ్యంలో మే 5వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో పోలీసులు తనిఖీలు చేపట్టి లారీలను పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలపై కేసులు నమోదు చేసి, అక్రమ ఇసుక రవాణా విషయాన్ని మైన్స్ శాఖ దృష్టికి తీసుకెళ్తామని ఎస్సై బి వినయ్ ప్రతాప్ తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

## మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న పార్టీలకు ఓటు అనే చెప్పుతో బుద్ధిచెప్పారు



నంద్యాల, నేటి శుభోదయ ::: ఇటీవల పార్లమెంట్ లో మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి మహిళలే బుద్ది చెప్పారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డు ఆవరణలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం నిర్మాణంకు ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకూడదు అన్న దురుద్దేశ్యంతో కాంగ్రెస్, వాటి అనుబంధ కూటమి డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో తీవ్రంగా వ్యతిరేకించి బిల్లు ఓడిపోవడానికి కారణం అయ్యాయని, మహిళా బిల్లు ఓడించామని పార్లమెంట్ లోనే సంబరాలు చేసుకున్న కాంగ్రెస్, డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలకు ఆనాడే చెప్పాను మీకు తగిన గుణపాఠం తప్పదని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి బుద్ది చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రాబోవు ఆరు నెలల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదం పొంది మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న ధీమా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.

## సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ ::: సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని బేడ బుడగ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. బిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వం స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సీయల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సీయల్ గా మార్పుకు చర్యలు తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబ్దరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తున్నామని, బిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎంపీ, డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ నిత్యానందరాజులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బి ఎస్ నవీన్ కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ, హాస్టల్ నిర్వాహకులు గడ్డం సుబ్బారాయుడు. జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ - 2026 లో మెరిసిన శ్రీప్రతిభ విద్యార్థులు





ఒంగోలు, నేటి శుభోదయ ::: భారతదేశంలోని ప్రధాన, ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాతీయ స్థాయి పరీక్ష జెఈఈ (జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) ఇది ప్రధానంగా రెండు దశల్లో జెఈఈ మెయిన్స్ జెఈఈ అడ్వాన్స్. మే 5వ తేదీ మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్స్ 2026 పరీక్షా ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. గులుగులూరి నీలిమ (260311112353) -10 ర్యాంకు, బసంగారి సందీప్ (260310249995)- 50, కోలా విష్ణు 247 (260310347775) ర్యాంకు, అన్నపునేని రాహుల్ (260310661654)- 258 ర్యాంకు, కుమ్మర వెంకట కళ్యాణ్ బాబు (260310441030) - 260, బండారు గోపీచంద్ (260310448504)- 358, మరియు 496, 552, 601, 632, 712, 806, 821, 878, 906, 926 1000 లోపు 20 మంది, 2000 లోపు- 39 మంది ర్యాంకులు సాధించినారని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలియజేసినారు. ఈ సందర్భముగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమములో వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సి.ఇ.ఒ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ ఈ సంధర్భముగా విద్యార్థినీ, విద్యార్ధులకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## అయ్యా కొంచెం పక్కకు జరగండి ఎంపీ శబరమ్మకు మా కష్టం చెబుకుంటే పరిష్కారం అయితది

**– టీడీపీ జిల్లా ఆఫీస్ భూమి పూజ వద్ద కూడా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతుల స్వీకరణ**



నంద్యాల, నేటి శుభోదయ ::: ఓ మహిళల తన వికలాంగురాలై బిడ్డను అతి కష్టంపై సంకన వేసుకొని అయ్యా కొంచం పక్కకు జరగండి మా కష్టం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు చెబికుంటే పరిష్కారం అయితది అని వందల మందిని దాటుకుంటూ రావడాన్ని చూసి అందరు ఆశ్చర్యానికి గురైయ్యారు.బుధవారం నంద్యాల నూనెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రెండు ఎకరాలు మార్కెట్ యార్డు భూమిలో 30 ఏళ్ల లీజు పద్ధతిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యాలయ నిర్మాణంకు రాష్ట్ర మంత్రులు బి. సి. జనార్దన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా. రాజశేఖరరెడ్డి, గిత్తా. జయసూర్య లతో పాటు అనేక మంది టీడీపీ ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, ఇతరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తమ సమస్యలను వినతి పత్రం రూపంలో ఇచ్చేందుకు పోటీ పడ్డారు. టీడీపీ జిల్లా కార్యాలయం భూమి పూజలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అందరం ఐక్యంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీస్ నిర్మాణంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని, నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అర్జీదారులు అధికంగా తన కోసం రావడంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అక్కడే ప్రజా ధర్బార్ నిర్వహించి ఓపికగా అందరి వినతి పత్రాలు తీసుకొని, అక్కడి నుంచే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా భాధితుల సమస్యలు వివరించి కొన్ని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తోచుకోవద్దు మీ అందరికి సమయం ఇస్తా, మీ సమస్యలకు పరిష్కారం ప్రభుత్వం ద్వారా చూపిస్తా అన్నారు. ఎండలో వికలాంగురాలిని మోసుకొని వచ్చిన తల్లి వద్దకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వచ్చి సమస్య విని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సదరన్ క్యాంపు డ్యూటీ డాక్టర్ కు ఫోన్ చేసి వికలాంగులను తిప్పుకోవద్దు, ఈమెను మీ దగ్గరకు ఇప్పుడే పంపుతున్నా వారి సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## యం. వి. యస్. శాస్త్రికి పుట్టంరాజు విశిష్ట సాహిత్య పురస్కారం ప్రదానం



ఒంగోలు, నేటి శుభోదయ ::: ప్రతిభావంతులైన యువతను గుర్తించి వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించడం ద్వారా ప్రకాశం జిల్లా సాహిత్య రంగంలో ఒక కొత్త మార్పుకు యువోదయానికి నవోదయానికి అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి నాంది పలికారని పలువురు వక్తలు పేర్కొన్నారు.పుట్టంరాజు కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో "పుట్టంరాజు బుల్లెయ్య -- రామలక్ష్మమ్మల విశిష్ట సాహిత్య పురస్కారం -- 2026"ను కవి, పండితుడు, అధ్యాపకులు, ఆధ్యాత్మిక వేత్త, పాత్రికేయులు యం. వి. యస్. శాస్త్రికి సభక్తికంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ట్రస్టు బోర్డ్ చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ అతిథిగా పాల్గొన్నారు.సభాధ్యక్షులు నారాయణం బాల సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా సాహిత్య రంగ వికాసానికి శాస్త్రి చేసిన కృషి చిర స్మరణీయమని కొనియాడారు. ఎం వి ఎస్ శాస్త్రి రచనలు వేటికవే సరళ సుందరంగా సాగి సమాజానికి ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఆయనలోని పాండిత్యం, వినయం యువతకు ఆదర్శమని ప్రశంసించారు.పురస్కార ప్రదాతగా వ్యవహరించిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ, "సాహిత్య సేవ అనేది నిష్కామ సేవ. అక్షరారాధనలో నిమగ్నులై తెలుగు భాషకు సేవ చేస్తున్న శాస్త్రికి ఈ పురస్కారం అందించడం మా ట్రస్టుకు గౌరవకరమని వారి సేవలు మరింత విస్తరించాలని ఆకాక్షించారు. ట్రస్టు పక్షాన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి . శైలజ ఎం వి ఎస్ శాస్త్రి.. ఉమాదేవి దంపతులకు .నగదు పురస్కారంతోపాటు జ్ఞాపికను అందజేశారు. పోలూరి వేంకట శివరామప్రసాదు, సుబ్బమ్మ పురస్కారగ్రహీతకు పట్టు వస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో భాగంగా పుస్తక పరిచయాలు నిర్వహించగా, పోలూరి వెంకట శివరామ ప్రసాదు మాట్లాడుతూ, "శాస్త్రి రచనలు భావగాంభీర్యంతో పాటు సరళతను కలగలిపినవిగా ఉంటాయన్నారు.వారణాసి రఘురామశర్మ శాస్త్రి రచనలు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గాడేపల్లి దివాకర దత్తు "సామాజిక చైతన్యానికి శాస్త్రి సాహిత్యం పునాది వేస్తోంది" అన్నారు.డి. వి. యం. సత్యనారాయణ గాంధేయవాదాన్ని సాహిత్యంలో ప్రతిబింబింపజేసిన రచయితల్లో శాస్త్రి ప్రముఖులు" అన్నారు.ఆర్. వి. రాఘవ రావు "శాస్త్రి రచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.సాహితీ కౌముది--అద్దంకి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీ కౌముది సభ్యులు కె. వి. పోలిరెడ్డి, నిమ్మరాజు నాగేశ్వరరావు, పెండ్యాల అంకయ్య, కందికంటి సత్యం,చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, కె. కుమార్, యు. రాజశేఖర్,వినుకొండ సుధాకర్, వై. త్యాగరాజు, కొప్పరపు శ్రీనివాసరావు ప్రభృతులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీత ఎం వి ఎస్ శాస్త్రి కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వారణాసి రఘురామశర్మ శాస్త్రి రచనలు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు

**గాడేపల్లి దివాకర దత్తు "సామాజిక చైతన్యానికి శాస్త్రి సాహిత్యం పునాది వేస్తోంది" అన్నారు.డి. వి. యం. సత్యనారాయణ గాంధేయవాదాన్ని సాహిత్యంలో ప్రతిబింబింపజేసిన రచయితల్లో శాస్త్రి ప్రముఖులు" అన్నారు.**

ఆర్. వి. రాఘవ రావు "శాస్త్రి రచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

సాహితీ కౌముది--అద్దంకి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీ కౌముది సభ్యులు కె. వి. పోలిరెడ్డి, నిమ్మరాజు నాగేశ్వరరావు, పెండ్యాల అంకయ్య, కందికంటి సత్యం,చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, కె. కుమార్, యు. రాజశేఖర్,వినుకొండ సుధాకర్, వై. త్యాగరాజు, కొప్పరపు శ్రీనివాసరావు ప్రభృతులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీత ఎం వి ఎస్ శాస్త్రి కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టార్గెట్ కేటాయింపు జాప్యంతో రైతులు ఇబ్బందులు

**– కోటికేశవరంలో రైతులు, నాయకుల ఆందోళనలు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); జిల్లా పౌరసరఫరాల శాఖ మిల్లర్లకు సకాలంలో సీఎంఆర్ లక్ష్యాలు కేటాయించకపోవడంతో ధాన్యం తరలింపులో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. స్థానిక మిల్లర్లు సిండికేట్‌గా మారి ప్రభుత్వ నిబంధనలను పక్కన పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం ధరల్లో కోతలు పడుతున్నాయి. కోటి కేశవరం గ్రామంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు కష్టపడి పండించిన పంటను మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, దీనివల్ల పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులకు అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారుఈ సమస్యపై తీసుకోవాల్సిన చర్యలు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను నేరుగా పర్యవేక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లులకు ధాన్యం కేటాయింపులను నిలిపివేసి, అవసరమైతే బ్లాక్‌లిస్టులో పెట్టేలా చర్యలు తీసుకోవాలని, ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, తేమ శాతం పేరుతో జరిగే మోసాలను అరికట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల బిజెపి కన్వీనర్ అడపా సుధీర్ కుమార్, సీనియర్ రైతు నాయకులు గంగరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రైతు నాయకులు ముండ్రు హరిబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కోటి కేశవరం, బుల్లెద్దు పాలెం, నల్గొండ, రాఘవపురం పరిసర గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## "జనసైనికులు క్రియాశీలంగా ఉండాలి ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం మే 6 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) జనసేన కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీ వ్యవహారాల్లోనూ క్రియాశీలంగా ఉండాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు స్థానిక జనసేన కార్యాలయంలో బుధవారం ఆత్మీయ సన్మానం చేశారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన మానే గణేష్, మాదిరెడ్డి రమేష్ లకు మోటార్ సైకిళ్లను జనసేన పార్టీ తరపున బహుకరించారు.500 పైగా సభ్యత్వాలు చేసిన 8 మందికి సెల్ ఫోన్లు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీని అత్యంత బలోపేతం చేసిన కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలుతెలియజేశారు. కూటమిలో ఎవరు బరిలో ఉన్న తిరిగి లేని విజయం సాధించే దిశగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామన్నారు. ఈ సత్కారం కార్యకర్తలందరికీ జరిగిన సత్కారంగా భావించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని ప్రోత్సహించడం కోసం ప్రయోగాత్మకంగా ఈ సత్కార కార్యక్రమం చేశామని అన్నారు.280 మంది సాధకులు రిజిస్టర్ కాగా 140 మంది క్రియాశీలంగా పనిచేశారని అన్నారు. సభ్యత్వ నమోదు చేసే కార్యకర్తలను సాధకులుగా పవన్ కళ్యాణ్ నామకరణం చేశారని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికల్లో విజయం సాధించిన విజయ్ కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ రంగం నుంచి వచ్చి ఓటుకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా ఆదర్శవంతంగా మంచి ఫలితాలు సాధించారని అన్నారు. తమిళనాడుతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పోల్చడం సరి కాదన్నారు. అక్కడికి ఇక్కడికి భిన్న రాజకీయ పరిస్థితులు ఉంటాయన్నారు 2019 లో పవన్ పై అభిమానం ఉన్నప్పటికీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న సానుభూతి కారణంగా జగన్ ను గెలిపించారని అన్నారు.ఇప్పుడు విజయ్ కూడా సింగిల్ కాదని కూటమి ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ ఏం జరిగినా పవన్ ను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వ్యాఖ్యానాలు చేయటం వైసిపి నేతలకు ఒక దురాలవాటుగా మారిందని అన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలను జనసైనికులు తిప్పికొట్టాలన్నారు. చురుగ్గా స్పందించాలన్నారు. మనం అధికారంలో ఉన్నాం కానీ ఏమీ జరగటంలేదనే నిరాశ ను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వ పరిమితులను అర్థం చేసుకోవాలన్నారు. జనసేన సిద్ధాంతాలను,పవన్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి జనసైనికులు మరింత క్రియాశీలంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## కోరుకొండలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ గంటాలమ్మ వారి నూతన ఆలయ ప్రారంభోత్సవం..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్ర మైన కోరుకొండ లోని పుంతలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంటాలమ్మ వారి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ ఆలయ పునర్నిర్మాణానికి ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, అనంతలక్ష్మి దంపతులు ఆర్థిక సహాయం చేసి ఆలయాన్ని నిర్మించారు. మాతా సీతారాముడు, వీర వేణి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ నూతన ఆలయాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు చిట్టి శర్మ సారథ్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ గంటాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రారంభోత్సవం అనంతరం భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమాన్ని దాతలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.



## "5 లక్షల సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్"



తాడేపల్లిగూడెం మే 6 అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి కృషితో వెంటనే వైద్య సహాయం అందజేస్తున్నామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక తొమ్మిదో వార్డుకు చెందిన జ్ఞానేశ్ కు రూ.5 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ !జ్ఞానేశ్ మెదడుకు ఆపరేషన్ నిమిత్తం వైద్య ఖర్చును త్వరితంగా ఇప్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి వెలకట్టలేనిదని పేదవారి ఆరోగ్యం మెరుగుపడేలా ప్రధానమంత్రి సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి అందించి పేదవారి ఆరోగ్యం మెరుగుపరిచామని రాష్ట్ర సచివాలయంలో వివిధ విభాగాల ఉద్యోగులను సంప్రదించి వేగంగా సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్య సహాయం విషయంలో పేదవారికి నిరంతరం సహాయం చేస్తూ ఉంటామని, గత రెండేళ్లలో సుమారు రూ. 7 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధిని బాధితులకు అందించామని వివరించారు. వైద్య సహాయం కోసం ఎవరైనా మా కార్యాలయంలో సంప్రదించవచ్చని,వారికి సకాలంలో సహాయం అందే విధంగా ఏర్పాట్లు చేశారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జ్ఞానేష్ కు వైద్య సహాయం కోసం కృషిచేసిన జనసేన నాయకుడు నలగంచు రాంబాబు కు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, అడ్డగర్ల సూరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.


## మంత్రి రాంప్రసాద్ రెడ్డి పైన వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి

**యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డిలి**




లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే, 6 :ఇటీవల రాయచోటి పట్టణం పిడి ఆర్ కళ్యాణ మండపం వద్ద జరిగిన వివాదం లో మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి అయన కుటుంబ సభ్యులకు ఎటువంటి వంటి ప్రమేయం లేకపోయినా బురద చల్లే ప్రయత్నం లో భాగంగా వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరిచారు ఈ సందర్భంగా అటవీ శాఖ కార్పొరేషన్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి కూడ రాయచోటి సమక్షం అభివృద్ధి అనే విధానంతోనే మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరులు లక్ష్మీ ప్రసాద్ మేనల్లుడు మౌర్య రెడ్డి లు ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలో డిటైర్డ్ విశ్రాంతి ఉద్యోది అయిన ఆదినారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైసిపి నేత ఐనటువంటి దశథరామిరెడ్డి వారి ఇరువురు మధ్య గత కొన్ని సంవత్సరాలనుండి స్థల వివాదం జరుగున్న విషయం అందరికి తెలిసిందే ఐతే రెండు రోజుల ముందు వారి ఇరువురి మధ్య ఘర్షణ పడటం జరిగింది అయితే అక్కడ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు అయన పైన దాడి చేసారని ఈ ఘటన వారి మేనల్లుడు మౌర్య రెడ్డి కి ఎటువంటి సంబంధం లేకపోయినా అక్కడికి వచ్చి దాడి చేపించారని వైసిపి నేత దశథ రామిరెడ్డి సతీమణి విజయమ్మ చేసిన ఆరోపణలు ఎటువంటి వాస్తవం లేదని అన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోజు జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారది తో పాల్గొనగా వారి మేనల్లుడు వివాహ వేడుకలలో బిజీ గా ఉన్నారని అన్నారుఈ కార్యక్రమంలో బడుగు వాసు,గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బడుగు వివాహ వేడుకల్లో యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డిలి



లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే, 6:అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరి రాజుగారి పల్లె కు చెందిన బడుగు నారద నరసింహులు కుమార్తె భవ్య శ్రీ వెడ్స్ అశోక్ ల వివాహానికి గుర్రం కొండ ప్యారం పల్లి వరుని స్వగృహం నందు వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేసిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డిఈ కార్యక్రమం లో బడుగు వాసు, గురుమూర్తి, మాజీ డీలర్లు వెంకటేష్, విజయ్ కుమార్ రామయ్య,బడుగు రవి, బడుగు లోకేష్,బడుగు విజయ్, నారాయణ, సుబ్బయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు వెస్ట్ మట్టి మరిచారు



రాయచోటి నేటి శుభోదయ దినపత్రిక మే,6:రోడ్డు వేశారు మట్టిని మరిచారు రాయచోటి మున్సిపల్ అధికారులు నిర్వాహకం .అన్నమయ్య జిల్లా రాయచోటి బస్టాండ్ రహదారిలోని బంగ్లా సర్కిల్ నుండి బస్టాండ్ వరకు రోడ్డు వేశారు కానీ రోడ్డు వేసేటప్పుడు తీసిన వేస్ట్ మట్టిని ఎత్తడంఅలాగేవదిలేశారు.సిమెంటు రోడ్డు మీద కట్టిన పాదలను కూడా అలాగే వదిలేసిన కాంట్రాక్టర్ , మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు.వేస్ట్ మట్టి మరియురాళ్లు అలాగే రోడ్డుపై ఉండడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న అటు కాంట్రాక్టర్ కానీ ఇటు మున్సిపల్ అధికారులు గానీ పట్టించుకోని పాపాన పోలేదు. దీనితో ద్విచక్ర వాహనాలు రోడ్డుపైన పార్కు చేయడంతో బస్టాండుకు వెళ్లే బస్సులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.వాహనదారులకు ,పాదాచారులకు ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై పడి వేసిన వేస్ట్ మట్టిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఖమ్మం జిల్లా కోర్టులో భూగర్భ జలాల పెంపునకు శ్రీకారం

**– 'రూఫ్‌టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్' వ్యవస్థ ప్రారంభం**

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి సంరక్షణ) వ్యవస్థను బుధవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజా గోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ప్రాజెక్టును ప్రారంభించారు.?భూగర్భ జలాల పెంపునకు స్వేచ్ఛ ఎన్జీఓ కృషి?సామాజిక బాధ్యతలో భాగంగా చల్లా కోటయ్య , స్వేచ్ఛ ఎన్జీఓ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. భవనం పైకప్పు నుంచి వచ్చే వర్షపు నీటిని వృథా పోనివ్వకుండా, శాస్త్రీయ పద్ధతిలో భూగర్భంలోకి పంపడం ద్వారా కోర్టు ప్రాంగణంలో జలవనరులను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.?"భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని, ప్రతి నీటి చుక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కోర్టు ప్రాంగణంలో ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడం ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఆదర్శప్రాయం."ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి రమేష్, జనరల్ సెక్రటరీ కొప్పుల రవి కుమార్ తెలంగాణా బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు ,ఈసి మెంబెర్స్, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి స్వేచ్ఛ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పబ్బతి నరేష్ 2వ వర్ధంతి(రాగి అంబలి)పంపిణి

**-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం**

**-మానవసేవ యే మాధవసేవ అంటూ పబ్బతి నరేష్ 2వ వర్ధంతి,(రాగి అంబలి)పంపిణి చేసిన కుటుంబ సభ్యులు**

నేటిశుభోదయ:తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర పబ్బతి నరేష్ 2వ వర్ధంతి,సందర్భంగా పబ్బతి పద్మమ్మ కొడుకు శివదత్త (కానిస్టేబుల్)(రాగి అంబలి)అరటి పండ్లు పంపిణి,వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శివదత్త మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్బతి శివ దత్త కుటుంబ సభ్యులు ,వెంకటాపూర్ ఉప సర్పంచ్ చంద్రశేఖర్,నాయకులు,ఆరిఫ్,విజయ్,శేఖర్,వినోద్,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్నలతోపాటే జొన్నలు కొనుగోలు నిర్ణయం అభినందనీయం

**– ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్గ ఉపసంఘం**

**తుమ్మల చొరవతో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రైతులకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్నలతోపాటు జొన్నలను కొనుగోలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించిందని, కేంద్ర (బి జె పి) ప్రభుత్వం మొక్కజొన్నలకు మద్దతు ప్రకటన వరకే పరిమితమైందని ఆచరణ శూన్యం అని కళ్ళు ఉండి చూడలేని వారిలా రాష్ట్ర బి జె పి ఎంపీ లు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు వ్యవహరిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఎద్దేవా చేశారు. భారమైన రైతులకు న్యాయం చేయాలనే సదుద్దేశంతో ప్రజాపాలన గావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు మార్కఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నదని, మక్కలతోపాటు జొన్నలు కొనుగోలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం తీసుకోవటం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం వెలిబుచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు లకు ఖమ్మం జిల్లా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఒక్క సంవత్సరంలోనే ప్రభుత్వం వివిధ పంటల కొనుగోలుకు 6 వేల కోట్ల వరకు వ్యయం చేసిందని, మొక్కజొన్న, జొన్న పంటలను పి ఎస్ ఎస్ (ప్రైస్ సపోర్ట్ స్కీమ్) పరిధిలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదన్నారు.అదేవిధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో రైతుల శ్రేయస్సు కొరకు రైతు సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అదే జిల్లాకు చెందిన మంత్రి వర్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ రఘునందనరావుపై మండిపడ్డారు, చేతనయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రైతు సంక్షేమానికి పాటుపడాలని హితవు పలికారు. వారి వ్యాఖ్యలు గర్హనీయమని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన పాసిని నాగేశ్వరరావు గౌడ్, స్వరూప దంపతుల కుమార్తె చాతుర్య, మామిడి సీతారాములు గౌడ్ ,సత్యవతి దంపతుల కుమారుడు ఉదయ్ కుమార్ ల వివాహ వేడుక బుధవారం పాలేరులోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరగగా ఈ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిడ్డకు జన్మనిచ్చి.. ఇప్పుడు అత్యాచారం అనడమేంటి



న్యూఢిల్లీ : మేజర్లు అయిన వ్యక్తులు పెళ్లి కాకుండా స్వచ్ఛందంగా సహజీవనం చేసి, బిడ్డను కని, విడిపోయిన తరువాత అత్యాచారం, దోపిడీ అని ఆరోపించడం సరికాదంటూ .... సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివాహం చేసుకోకుండా కలిసి ఉండటం వల్ల కలిగే నష్టాలను కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి, అత్యాచారానికి పాల్పడి, ఆ పై మోసం చేశాడని ఓ మహిళ ఒక వ్యక్తిపై పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ కేసు సహజీవన బంధానికి సంబంధించినది. వివాహం కాకుండానే ఆ మహిళ ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోంది. ఇందంతా ఏంటి..? సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారింది..? కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. పెళ్లి ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవి" అని న్యాయమూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది మాట్లాడుతూ .... "నిందితుడు ఆ మహిళను కలిసినప్పుడు ఆమె వయసు 18. అప్పుడు ఆమె ఒక వితంతువు. అతడికి కూడా అప్పటికే పెళ్లి అయింది. ఆ విషయాన్ని దాచిపెట్టి అతడు ఆమెతో సంబంధాన్ని కొనసాగించాడు. ఇతర మహిళలను ఇలాగే మోసగించాడు" అని వాదనలను వినిపించారు. "ఆమె పెళ్లి చేసుకోవడానికి బదులుగా కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరించింది" అని న్యాయమూర్తి ఈ సందర్భంగా ప్రశ్నించారు. అలాగే ఆ మహిళ పరిస్థితిపై సానుభూతి వ్యక్తం చేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని సూచించారు. "వివాహేతర సంబంధాలు ఉండొచ్చు. కానీ అలాంటి బంధాల వల్ల జన్మించిన పిల్లలు వివాహేతర సంతానం కాదు. పెళ్లి జరిగి ఉంటే .. చట్టపరంగా ఆమె పరిస్థితి మెరుగ్గా ఉండేది" అని అన్నారు. ఇరువర్గాలు ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

## యుద్ధంపై పుతిన్‌తో చర్చలు జరపనున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి




టెహ్రాన్ : ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం రష్యాలో పర్యటించనున్నారు. నేడు అరాఘ్చి, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లిరువురూ తీవ్రమవుతున్న యుద్ధంపై చర్చలు జరపున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించిన కాల్పుల విరమణ, అనంతరం ఇరాన్ నౌకలపై విధించిన దిగ్భంధనం, అసలు ప్రస్తుతం గల్ఫ్‌లో జరుగుతున్న సంఘర్షణలు.. ప్రస్తుత పరిస్థితులపై రష్యా అధికారులతో అరాఘ్చి సంప్రదింపులు జరిపేందుకు ప్రణాళిక వేసినట్లు మాస్కోలో ఇరాన్ రాయబారి కజెమ్ జలాలీ పేర్కొన్నారు. రష్యా -- ఇరాన్‌లు ద్వైపాక్షిక సంబంధాలలోనూ, అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఏకాభిప్రాయంతో ఉన్నాయి. దీంతో పలు కీలక అంశాలపై ఇరు దేశాల అగ్రనేతలు, ఉన్నతాధికారులు చర్చలు జరపున్నారని జలాలీ వెల్లడించారు.

## లెబనాన్-ఇజ్రాయెల్ ప్రత్యక్ష చర్చలను తిరస్కరించిన హిజ్బుల్లా నాయకుడు



బీరూట్ : లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు కొనసాగించింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్ మూడు వారాలు కాల్పుల విరమణ పాటిస్తుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇజ్రాయిల్ లెబనాన్‌పై దాడికి పాల్పడింది. ఈ నేపథ్యంలో లెబనాన్ ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చలకు సన్నద్ధమవుతోంది. ఈ చర్చలపై హెజ్బుల్లా నాయకుడు సోమవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయిల్‌తో లెబనాన్ ప్రత్యక్ష చర్చలు చేస్తే.. అవి లెబనాన్‌నే అస్థిరపరుస్తాయని సోమవారం హెజ్బుల్లా నాయకుడు నజీమ్ ఖాసిమ్ హెచ్చరించారు. ఇజ్రాయిల్‌తో లెబనాన్ జరిపే చర్చలను ఆయన తిరస్కరించారు. లెబనాన్ అధికార పక్షం చర్చల పేరిట ఘోర పాపానికి పాల్పడుతుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. 'మేము ఇజ్రాయెల్‌తో ప్రత్యక్ష చర్చలను ఖచ్చితంగా తిరస్కరిస్తున్నాము. అధికారంలో ఉన్నవారు తమ చర్యల వల్ల లెబనాన్‌కు గానీ, తమకు గానీ ప్రయోజనం చేకూరదని తెలుసుకోవాలి' అని ఖాసిమ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లెబనాన్‌ను అస్థిరత సుడిగుండంలోకి నెడుతున్న తమ ఘోర పాపం నుండి వెనక్కి తగ్గాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చల వల్ల లెబనాన్‌కు ఫలితాలు లేనట్లే ఉన్నాయి. ఈ చర్చలతో మాకెలాంటి సంబంధం లేదు. లెబనాన్, ఆ దేశ దాని ప్రజల కోసం మేము మా రక్షణాత్మక ప్రతిఘటనను కొనసాగిస్తాము అని నజీమ్ ఖాసిమ్ ప్రకటనలో పేర్కొన్నారు. శత్రువు ఎంత బెదిరించినా మేము వెనకడుగు వేయము. తలవంచము, ఓటమిని అంగీకరించము అని ఆయన ఇజ్రాయిల్ చర్యలపై ధీటుగా స్పందించారు.

## 90 లక్షల ఓట్లను తొలగించినందుకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారు



కోల్‌కతా : బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ క్రేజీవాల్ మద్దతుగా నిలిచారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియ ద్వారా తమ ఓట్లను తొలగించిన 90 లక్షల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో బిజెపిపై ప్రతీకారం తీర్చుకుంటారు అని ఆయన అన్నారు. సోమవారం ఆయన కలకత్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'ఈ ఎన్నికల సందర్భంగా మమతా బెనర్జీకి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. బిజెపి నియంతృత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రజలు పోరాడుతున్న తీరుకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను. గత రెండు రోజులుగా రాష్ట్రంలో నేను చూసిన వాతావరణాన్ని బట్టి, రాష్ట్రంలో 90 లక్షల ఓట్ల కోతకు బెంగాల్ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటారని అనిపిస్తోంది' అని అన్నారు.

# కల్లోల మార్కెట్లకు క్రమశిక్షణే జవాబు

**మార్కెట్లలో ఆటుపోట్లు సహజం.. సిప్‌లు ఆపొద్దు**

**మార్కెట్లు పడుతున్నపుడు నష్టాలతో బయటపడొద్దు**

**దీర్ఘకాలం దృష్టితో సిప్‌లు కొనసాగిస్తేనే భవిష్యత్తు లాభాలు**

**ఇలాంటి కరెక్షన్లు ఇంతకుముందూ వచ్చాయి... ఇకపైనా వస్తాయి**

**కానీ ఇన్వెస్ట్‌మెంట్లు కొనసాగించినవారికి లాభాలనేవి ఖచ్చితం**

**డైవర్సిఫికేషన్... అసెట్ అలొకేషన్‌పై దృష్టిపెట్టండి**

**ఈక్విటీలతో పాటు డెట్, బంగారం కూడా తప్పనిసరి**

ఒక్క ట్వీట్‌తో మార్కెట్లు ఒకటిరెండు శాతం పడిపోవటం... అలాగే పెరిగిపోవటం జరుగుతోంది. అసలు మార్కెట్ల డైరెక్షన్ ఎటో ఎవరికీ అర్థం కావటం లేదు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సాగిస్తున్న యుద్ధం ఎలా ముగుస్తుందో, ఎప్పటికి ముగుస్తుందో ఇప్పటికైతే క్లారిటీ లేదు. చమురు ధరలు బీభత్సంగా పెరుగుతున్నాయి. రూపాయి దారుణంగా పడిపోయింది. చాలామంది ఇన్వెస్టర్లు ఇప్పటికే నష్టపోయారు. ఈ తరహా ఊగిసలాటలో సొమ్ము చేసుకోవాలనుకుంటే చిన్న ఇన్వెస్టర్లకది సాధ్యం కాదు. మరేం చెయ్యాలి? దీన్నుంచి పోర్టుఫోలియోను కాపాడుకోవటమెలా?

మ్యూచ్‌వల్ ఫండ్ల ద్వారా కావచ్చు... నేరుగా కావచ్చు. మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్న వారు గుర్తుంచుకోవాల్సిందొక్కటే. ఊగిసలాటలు, కల్లోలాలు మార్కెట్‌కు సహజం. అసాధారణమేమీ కాదు. మనం ఆలోచించాల్సిందేంటంటే మార్కెట్లు ఇంకా ఎంత పడతాయనేది కాదు. దానికి మనమెలా స్పందించాలనేదే.

### మార్కెట్లు శాశ్వతం... హెచ్చుతగ్గులు తాత్కాలికం

మార్కెట్ కరెక్షన్లు నాటకీయంగా ఉంటాయి. ఇక కోలుకోవేమో అనేంత భయం పుట్టిస్తాయి. పోర్టుఫోలియో విలువ పడిపోతుంది. వార్తలన్నీ నిరాశాజనకంగానే ఉంటాయి. ఇదిగో... ఇలాంటి దశలోనే చాలామంది ఇన్వెస్టర్లు తమ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లను (సిప్) తాత్కాలికంగానో, శాశ్వతంగానో నిలిపేస్తుంటారు. కాకుంటే ఇది చాలా ఖరీదైన పొరపాటు. ఎందుకంటే తెలివైన ఇన్వెస్టరుకు ఇవన్నీ తాత్కాలికమని, సంపద సృష్టి అనేది దీర్ఘకాలికమని స్పష్టమైన అవగాహన ఉంటుంది. ఎందుకంటే మార్కెట్లు పతనమైనపుడే సిప్ బలంగా మారుతుంది.

### అదే మొత్తానికి ఎక్కువ యూనిట్లు వస్తాయి.

### దీనివల్ల సగటు ఖరీదు ధర తగ్గుతుంది.

మార్కెట్లు రికవరీ అవుతున్నపుడు పెరుగుదల వేగంగా ఉంటుంది.



ఈ రుపీ కాస్ట్ యావరేజింగ్ అనేదే దీర్ఘకాలిక సంపద సృష్టికి ఇంజిన్‌లా పనిచేస్తుంది.

### అసలైన మంత్రం... అసెట్ అలొకేషన్

డైవర్సిఫైడ్ పోర్టుఫోలియో ఉంటే రిస్కు పూర్తిగా పోకున్నా తగ్గుతుంది. ఎందుకంటే ఈ అసెట్లు రకరకాలుగా పనిచేస్తాయి. ఈక్విటీ వృద్ధికి తోడయితే డెట్ ఫండ్లు స్థిరత్వాన్ని ఇస్తాయి. బంగారం అనేది ఈ రెండింటికీ హెడ్జ్‌గా పనిచేస్తుంది. దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు ఈ డైవర్సిఫికేషన్ అనేది ఆప్షనల్ కాదు. తప్పనిసరి.

### లైఫ్‌సైకిల్ ఫండ్స్‌లో క్రమశిక్షణే 'పెట్టుబడి'

లైఫ్‌సైకిల్ ఫండ్స్... ఇవి ఏం చేస్తాయనేది వీటి పేరులోనే ఉంది. ఇవి మన జీవితానికి తగ్గట్టుగా ఇన్వెస్ట్‌మెంట్ చేస్తాయి. అంటే.. తొలినాళ్లలో ఈక్విటీల్లో ఎక్కువ మొత్తాన్ని పెడతాయి. మెల్లగా తగ్గించుకుంటూ వెళతాయి. లక్ష్యానికి చేరువయ్యే కొద్దీ... డెట్‌లో మొత్తాన్ని పెంచుకుంటూ వెళతాయి. ఉదాహరణకు...

లక్ష్యంలోని తొలి 20--30 ఏళ్లలో ఈక్విటీల్లో ఎక్కువ ఇన్వెస్ట్ చేస్తాయి.

తరువాతి 5--10 ఏళ్లు బ్యాలెన్స్‌డ్‌గా ముందుకెళతాయి.

మెచ్యూరిటీకి దగ్గరయ్యేటపుడు డెట్‌పై ఫోకస్ పెంచుతాయి.

ఇలా ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ ద్వారా ఇన్వెస్ట్‌మెంట్ల సమయంలో భావోద్వేగాలకు తావుండదు.

అలాగని ఇవేమీ రిస్క?కలేకుండా ఉండవు. లైఫ్‌సైకిల్ ఫండ్స్‌లో ఫండ్ మేనేజర్ అలొకేషన్ నిర్ణయాలను ఇన్వెస్టర్లు గమనిస్తూ ఉండాలి. ఖర్చుల నిష్పత్తిని, పన్ను ప్రభావాన్ని, మెచ్యూరిటీకి దగ్గర పడుతున్నపుడు పోర్టుఫోలియో తీరును నిశితంగా పరిశీలించాలి. ఎందుకంటే ఒకేరకమైన స్ట్రక్చర్ ఉన్నా... ఫండ్ మేనేజర్ల కారణంగా ఫండ్ల పనితీరు మాత్రం వేరుగా ఉండొచ్చు.

### సిప్ నిలిపేయటమే అసలు తప్పు

అన్నిటికన్నా సంపద సృష్టికి అడ్డంపడేది మార్కెట్ల పతనం కాదు. ఇన్వెస్టర్ల వైఖరే. ఎందుకంటే భయం తారస్థాయికి వెళ్లినపుడు...

ఇన్వెస్టర్లు సిప్‌ను నిలిపేస్తారు.

### ఈక్విటీ ఫండ్ల నుంచి పూర్తిగా వైదొలుగుతారు.

క్లారిటీ కోసం దీర్ఘకాలం వేచిచూస్తారు. కాకపోతే... ఈ క్లారిటీ వచ్చేసరికి మార్కెట్లు పెరిగిపోయి ఉంటాయి. సింపుల్‌గా చెప్పాలంటే సాధారణ ఇన్వెస్టర్లెపుడూ తక్కువ ఖరీదులో అమ్మేసి బాగా పెరిగాక కొంటుంటారు. తెలివైన ఇన్వెస్టర్లు మాత్రం దీనికి వ్యతిరేకంగా చేస్తారు. అదే తేడా.

### మార్కెట్ టైమింగ్ ముఖ్యమేనా?

చాలామంది ఇన్వెస్టర్లు మార్కెట్లలో ఎంట్రీ, ఎగ్జిట్ల కోసం సరైన సమయం కోసం చూస్తుంటారు. నిజానికి నిపుణులకు కూడా ఇవి సరిగ్గా తెలుసుకోవటం సాధ్యం కాదు. అందుకే ఇన్వెస్ట్‌మెంట్లను కొనసాగిస్తూ ఉండటం... క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేస్తూ పోవటం... మన అసెట్ అలొకేషన్‌కు కట్టుబడి ఉండటం తప్పనిసరి. నిపుణులు చెప్పేదేంటంటే మార్కెట్లలో సమయం కోసం ఎదురుచూడటం కన్నా... ఎక్కువ సమయం ఉండటమే లాభాన్నిస్తుందని.

### ఇన్వెస్టర్లు ఇప్పుడేం చెయ్యాలి?

ఇప్పుడు పరిస్థితులేమీ అంత స్థిరంగా లేవు. క్రమశిక్షణతోనే దీనికి చెక్ పెట్టడం సాధ్యమవుతుంది. అందుకని చేయాల్సిందేంటంటే...

సిప్‌లను ఆపేయకుండా నిరంతరం కొనసాగించండి.

పోర్టుఫోలియో విలువను చూడకుండా... అసెట్ అలొకేషన్‌ను సమీక్షించుకోండి.

భావోద్వేగాలతో నిర్ణయాలు తీసుకోవద్దు. ఎందుకంటే భయం, ఆశ సంపద సృష్టికి శత్రువులుగా మారతాయి.

లక్ష్యాలకు తగ్గట్టుగా ఇన్వెస్ట్‌మెంట్లు కొనసాగించండి. షార్ట్‌టర్మ్ ట్రెండ్‌ను బట్టి కాకుండా దీర్ఘకాల పనితీరు ఆధారంగా ఫండ్లను ఎంచుకోండి.

మీకు క్రమశిక్షణ లేదని మీరు భావిస్తే లైఫ్‌సైకిల్ ఫండ్స్‌ను ఎంచుకోండి. వాటిలో ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ ఉంటుంది... భావోద్వేగాల పరమైన తప్పులు జరగవు.

# ఫలితాలు, ఫెడ్‌పైనే ఫోకస్

**పశ్చిమాసియా పరిస్థితులు కీలకం**

**విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాల ఎఫెక్ట్**

**చమురు ధరలు, రూపాయికీ ప్రాధాన్యం**

**ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులే**

**దేశీ మార్కెట్ ట్రెండ్‌పై విశ్లేషకులు**

అటు హార్మూజ్‌పై వివాదాలు, ఇటు ముడిచమురు ధరలు ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపనున్నాయి. అయితే యూఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయాలు, దేశీ కార్పొరేట్ క్యూ4 ఫలితాలకు ఇన్వెస్టర్లు అత్యధిక ప్రాధాన్యత వచ్చే వీలుంది. వెరసి ఈ వారం సైతం తీవ్ర ఆటుపోట్లకు అవకాశమున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. వివరాలు చూద్దాం.. పశ్చిమాసియాలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితులు దేశీయంగా సెంటిమెంటును ప్రభావితం చేయనున్నాయి. మరోపక్క ఇప్పటికే జోరందుకున్న జనవరి--మార్చి(క్యూ4) ఫలితాల సీజన్ మరింత వేడెక్కనుంది. అంతేకాకుండా ప్రపంచ ఫైనాన్షియల్ మార్కెట్లకు దిక్సూచిగా నిలిచే ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ(ఎఫ్‌వోఎంసీ) పాలసీ సమీక్ష నిర్ణయాలు కీలకంగా నిలవనున్నాయి. వెరసి పలు అంశాలు ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను నిర్దేశించనున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం(మే 1) స్టాక్, కమోడిటీ, కరెన్సీ మార్కెట్లకు సెలవుకావడంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులకే పరిమితంకానుంది.

### ఐఐపీ..

గత వారాంతాన రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్, యాక్సిస్ బ్యాంక్, హిందుస్తాన్ జింక్ తదితరాలు క్యూ4 ఫలితాలు ప్రకటించాయి. ఈ బాటలో అల్ట్రాటెక్ సిమెంట్, కోల్ ఇండియా, వరుణ్ బెవరేజెస్, ఏయూ స్మాల్‌బ్యాంక్, ఎస్‌బీఐ కార్డ్స్, అదానీ టోటల్, మారుతీ సుజుకీ, ఎటర్నల్, గార్డెన్‌రీచ్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పవర్, ఇండియన్ బ్యాంక్, వారీ ఎనర్జీస్, ఫెడరల్ బ్యాంక్, హిందుస్తాన్ యూనిలీవర్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్,



బజాజ్ ఫిన్‌సర్వ్, చోళమండలం తదితరాల పనితీరు వెల్లడికానుంది. మార్చి నెలకు రేపు(28న) పారిశ్రామికోత్పత్తి(ఐఐపీ) వివరాలు వెల్లడికానున్నాయి. ఫిబ్రవరిలో ఐఐపీ 5.2 శాతం వృద్ధిని సాధించింది.

### ఇతర అంశాలు

విదేశీ మార్కెట్లో ముడిచమురు ధరలు 100 డాలర్ల ఎగువకు చేరాయి. డాలరుతో మారకంలో రూపాయి 93.5కు బలహీనపడింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దేశీ స్టాక్స్‌లో భారీఎత్తున అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ప్రతికూల అంశాలు ఇన్వెస్టర్లలో ఆందోళనలు పెంచుతున్నట్లు స్టాక్ నిపుణులు తెలియజేశారు. చమురు ధరల కారణంగా ద్రవ్యోల్బణం, వాణిజ్య లోటు పెరగనుంది. దీంతో ఆర్‌బీఐ కఠిన విధానాలకు తెరతీయవలసి ఉంటుందని ఆరి?థకవేత్తలు అభిప్రాయపడుతున్నారు. పశ్చిమాసియా వివాదాలు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నారు. వెరసి ఈ వారం స్టాక్ మార్కెట్లు ఆటుపోట్ల మధ్య కదలవచ్చని విశ్లేషకులు తెలియజేశారు.

### సాంకేతికంగా చూస్తే

ప్రధానంగా ఐటీ రంగం 10 శాతం పతనంకావడంతో గత వారం మార్కెట్లు క్షీణించాయి. సాంకేతికంగా చూస్తే ఈ వారం నిఫ్టీకి 23,650--23,500 పాయింట్ల వద్ద మద్దతు లభించవచ్చు. ఇక్కడ బలపడితే.. 24,700వరకూ పురోగమించే అవకాశముంది. ఇక సెన్సెక్స్ 76,000--75,600 పాయింట్ల వద్ద సపోర్ట్ తీసుకోవచ్చు. ఇక్కడినుంచి పుంజుకుంటే 77,300ను అధిగమించే వీలుంది. ఆపై 78,000 పాయింట్లను దాటవచ్చు. దిగువస్థాయిల్లో 75,000 వద్ద రికవరీకి వీలుంది.


### చమురు షాక్

గత వారం ముడిచమురు ధరలు 8--10 శాతం ఎగశాయి. దీనికితోడు ఐటీ దిగ్గజాలు నిరుత్సాహపరచడంతో దేశీ స్టాక్ మార్కెట్లు పతన బాటలో సాగాయి. వెరసి గత వారం(20--24) నికరంగా సెన్సెక్స్ 1,829 పాయింట్లు(2.3 శాతం) పతనమైంది. 76,664 వద్ద ముగిసింది. నిఫ్టీ 456 పాయింట్లు(1.9 శాతం) కోల్పోయి 23,898 వద్ద స్థిరపడింది. అయితే బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్స్ స్వల్పంగా 0.6--0.2 శాతం మధ్య నీరసించాయి.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో పార్కిన్సన్‌కు మందు

**జన్యు మార్పిడి చేసిన సూక్ష్మజీవిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త**

**ఎడిన్‌బరో వర్సిటీ శాస్త్రవేత్తల ఆవిష్కరణ**



రోజువారీ ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన ఔషధాలుగా మార్చటం సాధ్యమేనని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. 'వాడేసిన ప్లాస్టిక్ సీసాలు ఎందుకు పనికొస్తాయి... నేల, నీటిని కలుషితం చేయడానికి తప్ప'అని అనుకుంటూ ఉంటాం. కానీ, అది నిజం కాదు. పాత ప్లాస్టిక్ సీసాలను ఉపయోగించి అద్భుతమైన ఔషధం తయారు చేసే పద్ధతిని కనుగొన్నారు. ఇంగ్లండ్‌కు చెందిన ఎడిన్‌బరో విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వృద్ధుల వ్యాధుల్లో ఒకటైన పార్కిన్సన్‌కు చెక్ చెప్పే అద్భుత ఔషధాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రపంచంలో తొలిసారి తయారు చేశారు. నేచర్ సస్టయినబిలిటీ జర్నల్‌లో ఈ పరిశోధనా వ్యాసం ఇటీవల ప్రచురితమైంది. ప్లాస్టిక్ వ్యర్థాలు కేవలం పర్యావరణ భారం మాత్రమే కాదని, ప్లాస్టిక్ రసాయన నిర్మాణంలో బంధితమైన కార్బన్ అణువులను ఔషధాల తయారీకి వనరుగా వాడుకోవచ్చని పరిశోధకులు నిరూపించారు. జన్యుమారి?పడి చేసిన ఈ--కోలి సూక్ష్మక్రిమి ఈ కార్బన్‌ను మార్చగలదని పరిశోధకులు కనుగొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణంగా సీసాలు, ఆహార ప్యాకేజింగ్‌లో ఉపయోగించే పాలిథిలిన్ టెరెఫ్తాలేట్ (పీఈటీ)తో పార్కిన్సన్ వ్యాధి చికిత్సకు కీలకమైన లెవోడోపా మందును తయారు చేశారు. ప్రస్తుతం లెవోడోపా మందును ఉత్పత్తి చేసే ప్రక్రియ అనేక శిలాజ ఇంధన ఆధారిత రసాయన దశలపై ఆధారపడి ఉంటుంది. అధిక శక్తి వినియోగంతో కూడిన అధిక కార్బన్‌ను విడుదల చేసే ఖరీదైన ప్రక్రియ ఇది. ఈ సంప్రదాయ పద్ధతికి ప్రత్యామ్నాయంగా ప్లాస్టిక్ సీసాలతో మందులు తయారు చేయొచ్చని కనుగొన్నారు. అయితే ఎడిన్‌బరో విశ్వవిద్యాలయ పరిశోధకులే ప్లాస్టిక్‌తో పారాసెటమాల్ ట్యాబ్లెట్లను తయారు చేసే పద్ధతిని గతంలో కనిపెట్టారు. కేవలం 24 గంటల్లోనే ఒక లీటరు పీఈటీ సీసాలోని 90% వరకు ప్లాస్టిక్‌ను పారాసెటమాల్‌గా మార్చారు. 500 ఎంజీ పారాసెటమాల్ మాత్రలు నాలుగు తయారు చేయటానికి ఇది సరిపోతుంది.

### పార్కిన్సన్ బాధితులు కోటి

వయోవృద్ధులకు వణుకు, కండరాలను బిగుతుగా మార్చేసే సమస్యలను కలిగించే జబ్బే పార్కిన్సన్. ప్రపంచవ్యాప్తంగా కోటిమంది దీని బారిన పడుతున్నారు. ఈ వ్యాధి ప్రధాన లక్షణాలను నియంత్రిచడానికి లెవోడోపా అత్యంత ప్రభావవంతమైన ఔషధంగా మారింది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ ఈ జబ్బును నయం చేసే ఔషధాల అవసరమూ పెరుగుతోంది. దీంతో లెవోడోపాను ఉత్పత్తి చేయటానికి సుస్థిరమైన మార్గాలను కనుగొనటం అత్యంత ఆవశ్యకమైంది. ప్రయోగశాలలో సాధించిన ఈ అద్భుత ఆవిష్కరణ ఎంత ఉత్తేజకరమైనదైనా, పారిశ్రామిక స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలతో ఔషధాలు ఉత్పత్తి ప్రారంభించే దశకు రావటం రాత్రికి రాత్రే జరగదు. ఇంజనీర్లు తక్కువ ఖర్చుతో కూడిన తయారీ ప్రక్రియలను అభివృద్ధి చేయాలి. అలాగే ఉత్పత్తులు కఠినమైన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నియంత్రణ సంస్థలు సంతృప్తి చెందాలి. ఇందుకు చాలా కాలమే పడుతుంది. పెట్టుబడి భారీగానే అవసరమవుతుంది. శాస్త్రవేత్తలు, పరిశ్రమదారులు, విధాన రూపకర్తల మధ్య సన్నిహిత సమన్వయం అవసరం. ఏదేమైనా ఈ అద్భుత ఆవిష్కరణ సమీప భవిష్యత్‌లోనే ప్లాస్టిక్ వ్యర్థాలను ఔషధాలుగా మార్చే ఉత్పత్తి ప్రారంభ దశకు చేరుతుందని ఆశిద్దాం.

